క్లుప్తంగా

అధిక ధరలకు అమ్మితే చర్యలు



దుకాణాన్ని పరిశీలిస్తున్న సీఐ సైదులు

కౌతాళం: మద్యం దుకాణాల్లో అధిక ధరలకు మద్యం అమ్మితే శాఖపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరించారు. మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా ప్రారంభమైన మద్యం దుకాణాన్ని గురువారం పరిశీలించారు. దుకాణాదారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. కర్ణాటక మద్యం అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

ఆదోని సెంట్రల్: పట్టణంలోని విద్యశ్రీ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.ఎస్. నాగేంద్ర, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు జ్యోతి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30వ తేదీ మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థి మురళీకృష్ణ, 9వ తరగతి యువరాజ్, 7వ తరగతి విద్యార్థి షాహిని ప్రతిభ చాటారని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను, ప్రోత్సాహించిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్, లలితా శివజ్యోతి, దొరబాబు, శ్వేతామయ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి



మాట్లాడుతున్న ఎంపీహెచ్‌ఈఓ విజయకృష్ణ

ఎమ్మిగనూరుటౌన్: పట్టణ ప్రజలకు ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని ఎంపీహెచ్‌ఈఓ విజయకృష్ణ సూచించారు. గురువారం పట్టణంలోని భాస్కర్‌రెడ్డి కాంప్లెక్స్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య సేవలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రజలు మంచినీటిని కాచి, వడబోసి, చల్లార్చి తాగేలా చైతన్య పరచాలని సూచించారు. ఎక్కడైనా పారిశుధ్యం లోపిస్తే వెంటనే సచివాల సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. గర్భిణులను గుర్తించి వారికి అవసరమైన సేవలందించాలన్నారు. అదేవిధంగా గర్భిణులు, చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సూచించారు.

అక్రమ మద్యం, మట్కాపై ఉక్కుపాదం



పోలీసులకు సూచనలిస్తున్న డీఎస్పీ ఎం. ఉపేంద్రబాబు

కోసిగి: అక్రమ మద్యం, మట్కాపై ఉక్కపాదం మోపాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు సూచించారు. కోసిగి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సీఐ మంజునాథ్, ఎస్ఐచంద్రమోహన్‌లతో కలిసి పోలీస్ స్టేషన్ ఉన్న పోలీస్ సిబ్బంది విధివిధాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం సరఫరా దారులు, అమ్మకం దారులు, మట్కా నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా సూచనలు ఇవ్వాలన్నారు.

తాగునీటి ట్యాంకుల శుభ్రం



ట్యాంకు వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కార్మికులు

ఆదోని రూరల్: మండలంలోని నారాయణ పురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అల్లమ్మగారి సరళమ్మ గురువారం వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. అలాగే చేసి క్లోరినేషన్ చేయించారు. వీధివీధి తిరుగుతూ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల చేత బ్లీచింగ్ ఫౌడర చల్లించారు. కార్యక్రమంలో అల్లమ్మారి పురుషోత్తం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ఏదీ?

- క్రమం తప్పకుండా మందులు వాడుతూ పోషకాహారం తీసుకుంటే టీబీ నయం
- గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రోగులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ
- కూటమి ప్రభుత్వం పంపిణీ చేయని వైనం
- దాతల సహకారంతో అందజేస్తున్న అధికారులు



దాత సాయంతో క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహారం కిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు

ఆదోని సెంట్రల్: ప్రస్తుత పరిస్థితుల్లోజనాభాలో ప్రతి నలభై మందిలో ఒకరు క్షయ వ్యాధి బారిన పడుతున్నారు. క్రమం తప్పకుండా మందులను తీసుకుంటూ పోషకాహారం తీసుకుంటే వ్యాధి నుంచి బయటపడవచ్చని వైద్యులు చెబుతున్నారు. అయితే బాధితుల్లో ఎక్కువ మంది పేదవారే ఉంటున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైద్యులతో గ్రామాల్లో వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వైద్య పరీక్షలు నిర్వహించేవారు. వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా మందులు అందజేయడంతో పాటు వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని అందజేసేవారు. అయితే కూటమి ప్రభుత్వ వచ్చాక పోషకాహార కిట్లు అందక ఆర్థిక స్థోమలేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో 314 మంది బాధితులు

జనవరి నుంచి ఇప్పటివరకు ఆదోని నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో 314 మంది క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించారు. ఇప్పటికే అందులో 144 మంది ఆరు నెలలు కోర్సు పూర్తి చేసుకున్నారు. ఇంకా 270 మంది చికిత్స పొందుతున్నారు. పట్టణ ప్రాంతంలో 464 మంది వ్యాధి గ్రస్తులను గుర్తిస్తే అందులో 268 మంది ఆరు నెలలు కోర్సు పూర్తి చేసుకున్నారు. ఇంకా 196 మంది చికిత్స తీసుకుంటున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స

క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సను అందిస్తున్నారు. నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంత్రాలు పెద్దహరివాణం, కోసిగి, కౌతాళం, బదినేహాలు, పెద్దతుంబళం ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్సను అందించి మందులను పంపిణీ చేస్తున్నారు. క్షయ వ్యాధికి గురైన వ్యక్తి ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులను వాడాలి. అప్పుడే వ్యాధి నయం అవుతుంది. దీంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. మందులు మధ్యలో వదిలేస్తే వ్యాధి తిరగబడే ప్రమాదం ఉంది.

పోషకాహారం పంపిణీకి ముందుకొచ్చిన దాత

క్షయవ్యాధి గ్రస్తులకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పవర్ గ్రిడ్ సంస్థ సౌజన్యంతో క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేసేది. వారికి అవసరమైన బ్యాళ్లు, రాగిపిండి, బెల్లం, శనగ విత్తనాలు, గోధుమలు వంటివి అందించి ఆదుకునేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 నెలలు నుంచి పోషకాహార కిట్లు రావడం లేదు. దీంతో క్షయ వ్యాధి బారిన పడిన పేద మధ్య తరగతి వారిని ఆదు కోవడానికి దాతలు ముందుకు వస్తే బాగుంటుందని స్థానిక వైద్యులు, అధికారులు కోరడంతో ఆదోని పురపాలక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నిరంజన్ పది మందిని దత్తత తీసుకుని వారికి నెలకు అవసరమైన పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.

క్షయ వ్యాధి లక్షణాలు

క్షయ వ్యాధి ఉన్న రోగులు తరుచుగా శ్వాసకోశ లక్షణాలతో బాధపడుతూ ఉంటారు. అలసట, తలనొప్పి, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం వంటి వాటితో పాటు సాయంత్రం సమయంలో జ్వరం కనిపిస్తుంది. రెండు వారాల పాటు తీవ్రమైన దగ్గు ఉంటే గళ్ల పరీక్ష చేయించుకుంటే మంచిది. ఒక వేళ గళ్ల పరీక్షల్లో మనకు క్షయ వ్యాధి బయట పడకుంటే ఎక్స్‌రే తీయించుకోవాలి.

పోషకాహారం చాలా అవసరం



ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందించి మందులను అందిస్తాం. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి పోషకాహారం చాల అవసరం. చాల మంది ఆర్థిక స్థోమతలేని నిరుపేదలు ఉన్నారు. అలాంటి వారికి పోషకాహారం చాలా అవసరం. పవర్ గ్రిడ్ సంస్థ వారు రాష్ట్రం మొత్తం క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేసేవారు. ప్రస్తుతం 3 నెలలు నుంచి కిట్లు రావడం లేదు. దాతలు ముందుకు వచ్చి వారికి పోషకాహార కిట్లను అందిస్తే బాగుంటుంది.

– బాబురావు, టీబీ సూపర్‌వైజర్

క్రమం తప్పకుండా మందులు వాడాలి



క్షయవ్యాధి నిర్ధారణ అయిన తర్వాత క్రమం తప్పకుండా మందులను ఆరు నెలలు వాడాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. అయితే మందులను మొదటి రెండు నెలలు వాడిన తర్వాత తిరిగి మళ్లి గళ్ల పరీక్షలు చేసి, వ్యాధి ఏ దశలో ఉందో నిర్ధారించుకుని మందులను అందిస్తాం. పోషకాహారం తీసుకోవడానికి ప్రతి నెల రూ. 500లు వారి అకౌంటుకు జమ చేయబడుతుంది. మద్యపానం, ధూమపానం, బయట ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉంటే మంచిది. సక్రమంగా క్రమంగా మందులను తీసుకుంటూ పోషకాహారం తీసుకుంటే వ్యాధిని అదుపులో ఉంచుకొవచ్చు.

– డా. సత్యవతి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ

వ్యాధి వ్యాప్తి నివారణ : వ్యాధి వ్యాప్తి నివారించాలంటే వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు, తుమ్మినపుడు చేతులను ముఖానికి అడ్డం పెట్టుకోవాలి. మాట్లాడుతున్నప్పుడు నోటి తుంపర్లు ఎదుటివారి మీద పడకుండా చూసుకోవాలి. బహిరంగా ప్రదేశాల్లో ఉమ్మి వేయడం లాంటి పనులను చేయకూడదు.

నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు

గోనెగండ్ల : ఈనెల 18 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సభలు ఉంటాయని తహసీల్దార్ కుమారస్వామి తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభల్లో భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. 18న ఎర్రబాడు, 19న హెచ్.కైరవాడి, 22న ఐరన్‌బండ, 23న కులుమాల, 24న కున్నూరు. 25న ఎస్. లింగందిన్నె, 26న నెరుడుప్పల, 29న వేముగోడు, 30న బి.అగ్రహారం, నవంబర్ 1న తిప్పనూరు, 2న బైలుప్పల, 5న పెద్ద మరివీడు, 6న అలువాలలో సభలు ఉంటాయన్నారు.

20న ఉచిత కంటివైద్య శిబిరం

ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్ నటరాజ్‌రెడ్డి, సుధాకర్‌రావు తెలిపారు. స్థానిక వీరశైవ లింగాయత్ కల్యాణ మంటపంలో నిర్వహించే ఈ శిబిరంలో కంటివైద్యనిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ బృందం వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

21న మెగా జాబ్‌మేళా

ఆదోని అర్బన్: పట్టణంలోని డా.జ్యోతిర్మయి డిగ్రీ కళాశాలలో ఈనెల 21వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ మురళీ బాబు గురువారం తెలిపారు. ఇందులో 35 ఎంఎన్‌సీ కంపెనీలు పాల్గొంటాయని, 16 వేలకు పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీఏ, ఎంఎస్‌సీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, ఎంటెక్, ఎంకామ్, ఎంఏ తదితర కోర్సులు పూర్తి చేసిన వారు జాబ్‌మేళాలో పాల్గొని ప్రతిభను చూపాలన్నారు. వయస్సు 18 నుంచి 30 సంవత్సరాల్లోపు ఉండాలని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జాబ్‌మేళా ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9866278735, 9100487482, 9492901222 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



జెండాను ఎగరవేస్తున్న సీపీఐ నాయకులు

కోసిగి: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం కోసిగిలో సీపీఎం మహాసభలు నిర్వహించారు. ముందుగా జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కోసిగిలో సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించాలని, కూలీలకు ఇక్కడ పనులు కల్పించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. అలాగే కోసిగిలో రైల్వే గేటు సమస్య తీవ్రంగా ఉందని, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాముడు, రైతు సంఘం కార్యదర్శి వీరేష్, శ్రీనివాసులు, హనుమంతు, నాగేంద్ర, వీరేష్, గోపాల్, నరసయ్య, చిన్నన్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరురూరల్: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కడివెళ్ల గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగు కాలువల సమస్యలు ఉందని, ఈ సమస్యలను త్వరలో శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. సమావేశంలో సర్పంచ్ రంగస్వామి, ఎంపీటీసీ హనుమంతు, స్వామి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నందవరం : మండల పరిధిలోని కే.పేట, మిట్టసోమపురం, ముగతి గ్రామాలలో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గురువారం పల్లె పండుగా వారోత్సవాలు నిర్వహించారు. సర్పంచ్‌లు, అధికారులు సీసీ రోడ్లు, మినీ గోకులాలకు భూమిపూజ చేశారు. ఎంపీడీఓ పుల్లయ్య మాట్లాడుతూ. తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైయినేజీలు వంటి సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలో గురువారం పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పరిశీలించారు. ట్యాంక్ బండ్ రోడ్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

టిడ్కో గృహాల పరిశీలన

ఆదోని టౌన్: పట్టణ శివారులోని సిరుగుప్ప రహదారిలో నిర్మితమైన టిడ్కో ఇళ్లను గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ పరిశీలించారు. టిడ్కో గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులు టిడ్కో ఇళ్లల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంచినీరు, విద్యుత్, రోడ్లు తదితర సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నోబుల్ ఒకేషనల్ కళాశాల తనిఖీ

ఆదోని సెంట్రల్: పట్టణంలోని నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియెట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీ గురువయ్య శెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం కళాశాలకు చేరుకుని కళాశాల రికార్డులను, విద్యార్థుల హాజరు శాతం, రికార్డులు మెంటెనెన్స్ పనితీరును పరిశీలిచంారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలిక్, అధ్యాపకులు రాజారంగా, ప్రవంతి, ప్రీత్మి పాల్గొన్నారు.

26న చేపల పెంపకానికి వేలం

కోసిగి: పులికనుమ రిజర్వాయర్‌లో చేపల పెంపకానికి ఈనెల 26న మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆదోని డివిజన్ మత్స్యశాఖ పర్యవేక్షకులు డి.నాగరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలం దక్కించుకున్న వారు 01-07-2024 నుంచి 30-06-2025 వరకు కోసిగి సమీపంలోని పులికనుమ రిజర్వాయర్‌లో మత్స్య సంపద పెంపకం చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి ఉన్న వారు అదే రోజున ముందుగా రూ.10వేలు డిపాజిట్ చేసి, తమ ఆధార్ కార్డుతో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మార్చాలి

ఆదోని సెంట్రల్: పట్టణం శివారు ప్రాంతంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వేరే భవనంలోకి మార్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. ఈ మేరకు గురువారం సబ్ కలెక్టర్ మౌర భరద్వాజ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ భవనం శిథిలావస్థకు చేరుకుని భవనంపై కప్పు పెచ్చులూడి కింద పడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. భవనం మరమ్మత్తుల కోసం గత ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, అయితే కొత్త ప్రభుత్వం పనులు చేపట్టడం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీధర్, లోకేష్, గణేష్, యశ్వంత్, ప్రతాప్, రాజు పాల్గొన్నారు.

కార్తీకదీపోత్సవం ప్రారంభం



కార్తీక దీపోత్సవాన్ని ప్రారంభిస్తున్న పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు

మంత్రాలయం: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో కార్తీక దీపోత్సవం వేడుక అట్టహాసంగా ప్రారంభమైంది. చంద్రమానం పంచాంగం మేరకు కార్తీకమాసం ఈ పౌర్ణమి నుంచి మొదలవుతోంది. అయితే మంత్రాలయంలో 15 రోజులు ముందుగానే దీపోత్సవం ప్రారంభించడం ఆనవాయితీ. గురువారం శ్రీమఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆశీస్సులతో ఐడీపీఆర్‌సీ సంస్థ నేతృత్వంలో కార్తీక పూజోత్సవం ప్రారంభించారు. ఊంజల మండపంలో రాఘవేంద్రుల బృందావన ప్రతిమకు విశేష పూజలు గావించారు. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య కార్తీక దీపాన్ని వెలిగించి పూజలను ప్రారంభించారు.

వర్షం.. అన్నదాతకు నష్టం



తుపాన్ ప్రభావంతో తడిసిన పత్తిని ఆరవేసిన దృశ్యం

నందవరం : మండలంలో తుపాన్ తాకిడికి అన్నదాతకు తీవ్ర నష్టం కలిగింది. మండలంలో గత మూడురోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. రైతులు చేతికందిన పత్తి, ఉల్లి, సజ్జ పంటలను ఆరబోకుని గ్రేడింగ్ చేసుకుని మార్కెట్‌కు తరలించే సిద్ధమైన సమయంలో వర్షాలు కురవడంతో దిగుబడులు తడిశాయి. తడిసిన వాటికి ధరలు రావడం లేదని, తీవ్ర నష్టం వాటిల్లితోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుకుతున్నారు.



నాగలదిన్నెలో తడిసిన ఉల్లిని ఆరబోసిన రైతులు

ఘనంగా వాల్మీకి జయంతి



మంత్రాలయంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీటీడీ ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి



వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ఎమ్మిగనూరులో వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రఘు



52-బసాపురంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం : వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని 52–బసాపురం గ్రామంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించి అంజలి ఘటించారు. అలాగే టీటీడీ ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి మంత్రాలయం మండల కేంద్రంలో వేడుకలో పాల్గొన్నారు. వేడకలో భాగంగా రాఘవేంద్ర సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు గావించారు. వేడుకలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.భీమారెడ్డి, మండల ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, ఉప సర్పంచ హోటల్ పరమేష్, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్‌శెట్టి పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళలర్పించారు.

కోసిగి: స్థానిక తేరుబజారు ఆవరణంలోని ఆంజనేయ స్వామికి వాల్మీకులు ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చారు. వాల్మీకి మహర్షి చిత్ర పటాన్ని ప్రధాన రోడ్డు వెంబడి వైఎస్సార్ సర్కిల్‌లోని వాల్మీకి విగ్రహం వరకు ఊరేగించారు. ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నాడుగేని నరసింహులు, వైఎస్సార్ సీపీ మండల నాయకులు నాడుగేని నాగరాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంతో పాటు మండల పరిధిలోని నదిచాగి, రౌడూరు, సుళేకేరి, కుంటనహాల్, బదినేహల్, గోతులదొడ్డి, ఉరుకుంద, ఓబుళపురం, గుడికంబాలి గ్రామాలలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కౌతాళంలో జరిగిన పూజల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాల్‌దినకర్, తిక్కయ్య, యువజన నాయకుడు సుబ్బారాజు పాల్గొన్నారు. తోవి గ్రామ ఇన్‌చార్జి నర్సప్ప, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, నాయకులు సమద్, వడ్డెరాము, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: పట్టణంలోని వాల్మీకి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, ఎంపీపీ కేశన్న, వైస్ ఎంపీపీ పాలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టారంగయ్య, మాజీ కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ షబ్బీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటేకల్ గ్రామ సర్పంచ్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: పట్టణంలో పోస్టాఫీస్ ఎదురుగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ జయనాగేశ్వరరెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు వీజీఆర్ కొండయ్య, బర్దాల రంగన్న, అంజి, యాపిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని రాళ్లదొడ్డి, గుడేకల్, కె.తిమ్మాపురం, కడిమెట్ల గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గుడేకల్‌లో వీరశైవ లింగాయ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.రుద్రగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

నందవరం: మండల కేంద్రంతో రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే విశ్వహిందు పరిషత్, బజరంగ్దల్ ఆధ్వర్యంలో సభ్యులు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు.

ఆదోని రూరల్: ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదోని టౌన్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా స్థానిక వాల్మీకి దేవాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ నాయకులు దేవా, మాజీ కౌన్సిలర్ సుధాకర్, కాశీ తాయన్న, ఆర్‌వి బాబు, ఆంధ్ర లక్ష్మన్న, వీరాంజి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

- పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ, చైర్‌పర్సన్ బోయ శాంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఆదోని సెంట్రల్: పట్టణంలోని అర్‌అర్ లెబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ నాయుడు, పురపాలక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మల్లికార్జున, ఆదోని అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీ మోహన్, మిల్టన్ గ్రామర్ స్కూల్‌లో కరస్పాండెంట్ రమేష్ బాబు ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని నిర్వహించారు.

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లతో పాటు గంజిహళ్లి, హెచ్ కైరవాడి, అలువాల, పెద్దనేలటూర్, చిన్ననేలటూర్, వేముగోడు తదితర గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు గురువారం ఘనంగా నిర్వహించారు. గోనెగండ్ల, అలువాల గ్రామాల్లో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు.